
వివరాలు మెయిన్‌లో

నక్కలగండి తండా ఆర్‌అండ్‌ఆర్ కేంద్రాల పరిశీలన


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 16 నవంబరు , 2025 | పేజీలు : 06


# పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/మోటకొండూరు** : పదో తరగతి చదివే విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఉత్తీర్ణత శాతం పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆయన శనివారం మోటకొండూరు మండలంలోని ముత్తి రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజు స్కూల్ వచ్చేలా చూడాలని, స్కూల్ కి రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలను పిలిపించాలని సూచించారు. పదవ తరగతి చెప్పే టీచర్స్ కి వార్షిక పరీక్షల వరకు అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనం మెణు ప్రకారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. విద్యార్థులకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు లేదు,కూరగాయలు కూడా ఎక్కువగా లేవు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజు విద్యార్థులకి మెనూ ప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని ఇవ్వాలనిఆదేశించారు. స్కూల్‌లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆట ఆడారు. జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలురు, బాలికల టీమ్ లు 1,2 పతకాలు సాధించిన విషయం తెలుసుకుని వారినిఅభినందించారు. క్రీడలలో మాదిరిగా చదువులో కూడా సత్తా చాటాలని సూచించారు.

**మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు సార్...** మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు అని కలెక్టర్‌ని ధైర్యంగా కీర్తి కుమార్ అనే విద్యార్థి అడుగగా కలెక్టర్ వెంటనే ఎంపీడీఓతో మాట్లాడి విచారించగా వాళ్లకు స్థలం లేదని ఎల్2 లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని కలెక్టర్‌కు తెలిపారు. అయితే విద్యార్థి ధైర్యాన్ని మెచ్చుకొని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫార్, ఉపాధ్యాయ బృందం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ అమలు చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు కట్టుబడి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అమలు చేయాలని, ప్రతి దశలోను ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందేననీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం తెలంగాణలోని అందరు ఇఆర్‌ఓలు, ఏఆర్‌ఓలతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతి,అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు.ఓటరు జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు,అభ్యంతరాల పరిష్కారం,ఫీల్డ్ ధృవీకరణ,డేటా ఎంట్రీ ,ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు సూచించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి ఓటరు జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా, శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, చండూర్ ఆర్‌డిఓ శ్రీదేవి,తహసిల్దారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# 'డబుల్' ఇండ్ల పంపిణీ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్‌డిఓలు,తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని,లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా,జీవోలోని నియమ,నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్,ఆర్‌డిఓలు అశోక్ రెడ్డి,రమణా రెడ్డి,తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు.

# సాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

## వైద్యం వికటించి17 మంది చిన్నారులకు అస్వస్థత..

## ఎంక్వైరీ కమిటీ వేసిన అదనపు కలెక్టర్..

## కమిటీ ఇచ్చిన రిపోర్టుతో చర్యలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది ఇంజక్షన్ వికటించి 17మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. జ్వరం రావడంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన చిన్నారులకు ఆసపత్రి సిబ్బంది డాక్టర్ల నిర్లక్ష్యంతో ఇంజక్షన్ వికటించి తీవ్రఅస్వస్థతకు గురయ్యారు.ఇంజక్షన్ తీసుకున్న అరగంట తర్వాత 17 మంది చిన్నారులకు తీవ్ర జ్వరం వాంతులు విరోచనాలు కావటంతో వారి తల్లిదండ్రులు హుటాహుటిన మళ్లీ ఆసుపత్రికి తీసుకురావడంతో వారిని ఐసియులో ఉంచి చికిత్స అందించారు. కొంతమంది చిన్నారులకు ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, మరి కొంతమంది చిన్నారులకు కండరాలు బిగుసుకు పోవడం కనిపించింది. ఇదంతా పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యమేనని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో రాత్రి సమయంలో డాక్టర్లు, నర్సులు కనిపించరని ఒకవేళ ఉన్నా కూడా వారు అశ్రద్ధతో బద్ధకాన్ని ప్రదర్శించి స్వీపర్లు వార్డ్ బోయ్, కేర్ పేషెంట్లు వస్తే మీరు చూసుకోండి అని హుకుం జారీ చేస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**చిన్నారులను పరామర్శించిన అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**

శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురైన చిన్నారులను శనివారం ఉదయం అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ రామర్శించారు.రాత్రి జరిగిన ఘటనకు సంబంధించిచిన్నారుల తల్లిదండ్రులతో కాసేపు మాట్లాడారు ఆ తర్వాత పూర్తి వివరాలను డిఎంహెచ్ఓ మాతృ నాయక్ డ్యూటీ డాక్టర్లను నర్సులను అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనపై ఏమైనా చర్యలు తీసుకుంటారా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎంక్వయిరీకమిటీ వేసి వాళ్ళు ఇచ్చిన రిపోర్టుతో చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.ఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లడం అందుకు ఆయన స్పందించడం గమనారు.

**ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పరామర్శ :** అస్వస్థతకు గురైన చిన్నారులను స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన బాలల దినోత్సవం రోజు జరగటం చాలా బాధాకరమని ఈ ఘటనపై ఎంక్వయిరీ కమిషన్ వేయడం జరిగిందని ఇది మానవ తప్పిదం ద్వారా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై సమీక్ష జరపాలని కలెక్టర్ అదనపు కలెక్టర్లను కోరడం జరిగిందని చిన్నారులకు ఇచ్చిన సూది మందు ఏదైతే ఉందో ఆ శాంపిల్ సేకరించి డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపడం జరిగిందని ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తీసుకోవలసిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామన్నారు.







## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ గౌడ్ నందినిల వివాహం శనివారం జనగాం జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్‌లో వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తోటి పోలీస్ సిబ్బంది, స్నేహితులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** రైతులు వారి పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశువులను సీజనల్ వ్యాధుల నుండి రక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని అంబాల గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి సుమారు 152 పశువులకు టీకాలను వేయడం జరిగింది. పాల సెంటర్ చైర్మన్ లోడే వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/ కోదాడ :**పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని మాస్టర్‌మైండ్, శ్రీనివాసనగర్‌లోని నారాయణ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారు ఉపాధ్యాయులుగా వేషధారణలతో ఆలరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలో బస్టాండ్ సమీపనా రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బండారు భాస్కర్ ఎస్‌సి కాలనీ నుండి బైక్‌పై వస్తుండగా నల్లగొండ రోడ్డు నుంచి గూడాపూరు గ్రామానికి చెందిన దొరా అర్జున్ బైక్ పై వస్తుండగా బస్టాండ్ సమీపన ప్రమాదవశాస్తూ ఇద్దరు బైకులు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా 108 సహాయంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అధిక లాభాలు పొందవచ్చు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** సమగ్ర వ్యవసాయ విధానం పాటించినట్లయితే అధిక లాభాలు పొందవచ్చని మండల కాంగ్రెస్ అధ్యక్షులు యన్ కొండరెడ్డి తెలిపారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) గడ్డిపల్లి ఆధ్వర్యంలో కిసాన్‌మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెవికె ఇంచార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి నరేష్ మాట్లాడుతూ ఆంధ్ర లయోలా కాలేజీ నుంచి రావే (రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగామ్) ప్రోగ్రాం చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులను చింతలపాలం మండలంలోని మూడు గ్రామాలైన దొండపాడు, గుడిమల్కాపురం, చింతలపాలెంలో పెట్టామన్నారు. వారు నాలుగు నెలలు గ్రామంలో ఉండే రైతుల దగ్గర వ్యవసాయానికి సంబంధించిన విషయాలని తెలుసుకుంటారని తెలిపారు. వారి కోర్సులో భాగంగా కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె కోటిరెడ్డి, శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, సిహెచ్ నరేష్, ఎన్ సుగంధి, పి అక్షిత్ సాయి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఐఎఫ్‌ఎఫ్‌సిఓ వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలసభలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి




**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి బాలసభలు ఎంతగానో ఉపకరిస్తాయని నకిరేకల్ మండలం తాటికల్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞా పురం వెంకన్న అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన బాలసభలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులే వక్తలుగా, నిర్వాహకులుగా సాగిన ఈ బాల సభకు తొమ్మిదవ తరగతి విద్యార్థిని చనగాని నందిని అధ్యక్షత వహించింది. చనగాని సాత్విక సమన్వయకర్తగా వ్యవహరించింది. ఈ బాల సభలో ప్రముఖ సాహితీవేత్త , జాతీయ ఉత్తమ సినీ విమర్శకులు డాక్టర్ ఎం పురుషోత్తమాచార్య రచించిన వెన్నెల కుప్పలు పుస్తకాన్ని పిల్లలు సమీక్షించారు. ఇరవై మంది విద్యార్థులు వెన్నెల కుప్పలు గ్రంథం పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్ రెడ్డి, లొట్లపల్లి కోటయ్య నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన దూదిపాల రాజేందర్‌రెడ్డితో పాటు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లోకసాని శ్రీనివాస్‌రెడ్డి, జెటమోని రాములు, దూదిపాల మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగయ్య, దామోదర్‌రెడ్డి, మహేష్, లింగయ్య, చంద్రమౌళి, వెంకటేష్,తిరుమల్, నగేష్, వాసుదేవరెడ్డి, నర్సింహా, యాదగిరి, రమేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెలుగూరి వల్లపురెడ్డి, మునగాల అంజిరెడ్డి, నరసింహా, పరమేష్, యాదగిరి, గిరి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దామోదర్, రవి, వంశీ, వెంకటయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు విద్యార్థులు దూరం

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మాదకద్రవ్యాలకు, వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ప్రజాకళాకారుడు బాదె నర్సయ్య అన్నారు. శనివారం మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా కీతవారిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్ సువర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వలన నేడు యువత పెడదారి పడుతుందని, సెల్ ఫోన్ వలన, యాప్‌ల వలన చెడిపోతున్నారని అన్నారు. చదువు వలన ఎంతో ప్రయోజనం ఉందని పరీక్షలో ఫెయిల్ అయినా, కొలువు లేకున్నా, ప్రేమించిన అమ్మాయి నిరాకరించిన చనిపోవడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ప్రసాద్, సతీష్, మంగమ్మ, శైలజ, నాగేశ్వరరావు, రామారావు, అశ్విని, అంబేద్కర్ పాల్గొన్నారు.





## అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న అయ్యప్పస్వాములకు శనివారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి గౌరు గోపాల్ హారతి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పుణ్యదంపతులను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించి, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో భూతరాజు సత్తయ్య స్వామి, బూడిద శ్రీనివాస్‌స్వామి, బత్తుల విజయ్ స్వామి, జంగయ్యస్వామి, రెడ్డిమల్ల శ్రీనుస్వామి, గుమ్మడవెల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణు గోపాల్ ఆధ్వర్యంలో శనివారం మండలములోని మర్రిగూడ, కమ్మగూడ,తమ్మడపల్లి,ఎర్రగండ్లపల్లి గ్రామాలలో కాటన్ కప్పాస్ యాప్ లో స్లాట్ బుకింగ్ పైన రైతులకు అవగాహన కల్పించారు.17వ తేదీ నుండి రైతులు స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తి అమ్మకాలు కోవచ్చని తక్కువ ధరకు అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వము ఏర్పాటుచేసిన కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని రైతులు పత్తి 8 శాతం నుండి, 12 శాతం తేమ ఉండేటట్లు పోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి సాహూష్, విస్తరణ అధికారులు విజయ్,నాగ స్వాతి,రాధిక, శ్రీలత,సుజాతరైతులు పాల్గొన్నారు.

## టియస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం





**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నట్లు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తెలిపారు. మండల నూతన అధ్యక్షులుగా బి నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా జి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి నవీన్ కుమార్, కె రేణుక, కోశాధికారిగా ఏ లక్ష్మి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటి అధ్యక్షులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కన్వీనర్ సాంబయ్య, జిల్లా కన్వీనర్ శీనయ్య, మండల కన్వీనర్ ఆర్ రవీందర్ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## చిట్యాలలో 'జనజాతి గౌరవ దివస్'




**ప్రజాపక్షం/చిట్యాల:** ఆదివాసీ మేధావి భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించే జనజాతి గౌరవ దివస్‌ను నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో ఎబివిపి నాయకులు శనివారం ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎబివిపి పట్టణ కార్యదర్శి కొంపల్లి సూర్య బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం బ్రిటీష్ ప్రభుత్వంపై వీరోచితంగా పోరాడిన మహా యోధుడు ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి గణేష్, యశ్వంత్, ఫణీంద్ర, కావ్య, మాఫీ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** స్వయం ఉపాధి శిక్షణకై నిరుద్యోగులైన అర్హత కలిగిన యువతీ, యువకుల కోసం భూదాన్ పోచంపల్లి మండలం, జలాల్ పురంలోని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా ఆధ్వర్యంలో స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించబడినట్లు సంస్థ డైరెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అర్హత మూడు నెలల కాల పరిమితితో డి.టి.పి, పదవ తరగతి అర్హత 6 నెలల కాల పరిమితితో ఎలక్ట్రిషియన్ సోలార్ ఇన్స్టాలేషన్, 2 నెలల కాల పరిమితితో ఆటోమొబైల్, 8వ తరగతి అర్హత 2 నెలల కోర్స్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. విధ్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్, ఆధార్, క్యాస్ట్, ఫొటోలతో సంస్థలో హజరు కావాలని కోరారు. ఆడ్మిషన్లకు చివరి తేది ఈనెల 20 మరిన్ని వివరాల కోసం 9133908000, 9133908111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్స్ సంప్రదించగలరు.



## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/ హాలియా:** అనుముల మండలం కేంద్రమైన హాలియాలో గల శ్రీ శ్లోక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా శాన్విక, కలెక్టర్‌గా శ్రీజ,జాయింట్ కలెక్టర్‌గా లాస్య,డిఇఓగా అశ్విత్,ఎంఈఓ గా అక్షిత్ లు వారి పాత్రలను సమర్థవంతంగా పోషించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా గ్రేసీ,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు,పాఠశాల డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్,కుకడాల నరేష్ పాల్గొన్నారు.

## పత్తి రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/హాలియా:** మండలంలోని పత్తి పండించిన రైతులు తప్పనిసరిగా మిల్లుకు పోకముందు స్లాట్ బుక్ చేసుకోవాలని ఏవో వెంకన్న శనివారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ కపాస్ యాప్‌లో మండలంలోని పత్తి పండించిన రైతులు తప్పనిసరిగా మిల్లులకు పోకముందే స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. అందువలన నేడు ఆదివారం రోజు గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని చెప్పారు. ఇప్పటివరకు స్లాట్ బుక్ చేసుకొని రైతులు గ్రామాలలో ఏఈఓ ల ద్వారా వారి ఆధార్ నెంబరు తో స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన పత్తిని విక్రయించే రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు విక్రయించుకోగలరని తెలిపారు. అందువలన రైతులు ఈ విషయాన్ని గమనించి నేడు గ్రామాలకు వస్తున్న వ్యవసాయ అధికారులను సంప్రదించి సమాచారం తీసుకోవాలని సూచించారు.

## ల్యాబ్ రసాయనాల పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : జై టెక్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సిఇఓ డా॥ శివ ప్రసాద్ కస్తూరి గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు, తన స్నేహితుడు మోడల్ స్కూల్ కోట నవీన్ కుమార్‌తో కలిసి అనేక పాఠశాలల్లో ప్రాథమిక కెమిస్ట్రీ ల్యాబ్ రసాయనాలు లేని సమస్యను గమనించారు. దీంతో విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం కోల్పోతున్నారని, ఈ లోటును పూరించేందుకు జెఐ టెక్ ఇండియా ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లాలోని 105 ప్రభుత్వ పాఠశాలలకు సాధారణ ల్యాబ్ 40 రకాల రసాయనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,అందులో భాగంగా తూర్కపల్లి మెడల్ స్కూల్‌లో అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఇఓ సత్యనారాయణ, ప్రిన్సిపల్ శోభారాణి ఉపాధ్యాలు కోట నవీన్ కుమార్, వినోదరాణి, కార్తీక్ పాల్గొన్నారు.




# 11కెవి విద్యుత్ పైన్ స్పెషల్ ఫీడర్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణంలోని పానగల్లు రోడ్డులో గల శ్రీనగర్ కాలనీకి 11కెవి విద్యుత్ లైన్ స్పెషల్ ఫీడర్ ఏర్పాటు చేయాలని సిఈ బాలస్వామికి నల్లగొండకి వచ్చిన సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారయణ విజ్ఞప్తి చేశారు.19వవార్డు పరిధిలోని శ్రీనగర్, సంజయ్ గాంధీనగర్,దీపక్ నగర్, ఆదిత్య కాలనీలు, సందిపాపి రెడ్డికాలనీ, నందిశ్వర్ కాలనీ,ఎన్‌జిఓఎస్, అమూల్య కాలనీ తదితర 8 కాల నీలలు ప్రతి చిన్న గాలికి, వానకి విద్యుత్ సరఫరాలు అంతరాయం కలిగి ఈ కాలనీల ప్రజలకి ఇబ్బంది జరుగుతుందన్నారు. అట్టి విద్యుత్ సమస్య పరిష్కా రానికి పానగల్లు సబ్‌స్టేషన్ నుండి 19వవార్డు శ్రీనగర్ కాలనీవరకు 11కేవి విద్యుత్ లైన్ స్పెషల్ ఫిడర్ ఏర్పాటుకు రూ.25 లక్షల బడ్జెట్ కేటాంచాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ కార్యకర్తలు సైదులు, భ్యూక్యా మీరాప్రసాద్, బోజ్జ వెంకన్న, ముశం దశరథ,వెంకన్నలు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలన



**ప్రజాపక్షం/నూతనకల్ :** మండల పరిధిలోని పెదనెమిల, ఎర్రపహాడ్ గ్రామాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూను తప్పక పాటించాలని సూచించారు. నిల్వ ఉన్న సన్న బియ్యంను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం దిర్శనపల్లి గ్రామ పంచాయితీలో కొత్తగా నిర్మిస్తున్న ఏడబ్ల్యుడబ్ల్యు సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సత్యవతి, వినోద, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిఘటనా పోరాటాలను కొనసాగించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నరైతాంగ,ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం ప్రతిఘటనా పోరాటాలను కొనసాగించాలని ప్రముఖ న్యాయవాది కట్టా భగవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ అమర వీరుల ప్రాంగణంలో మేక రాంరెడ్డి,సనప పొమ్మయ్య,కోడి సోమయ్య అధ్యక్షతన జరిగింది.ముందుగా మేక రాంరెడ్డి జెండాను ఆవిష్కరించచారు.సభలో ప్రారంభోపన్యాసం భగవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారత దేశం వ్యవసాయక దేశం,భారత దేశంలో నూటికి డెబ్బై శాతంకు పైగా ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. బహుజన రైతు కూలీ సంఘం నాయకులు కె.పర్వతాలు మాట్లాడుతూ




రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,రైతు కూలీల సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బసంఘం రాష్ట్ర నాయకులు బానోత్ ఊక్లా,పోలూరి శ్రీనివాసరావు,బండపల్లి వెంకటేశ్వర్లు,ఎం.అంజయ్య జిల్లా నాయకులు దొంతమల్ల రాములు,రామచంద్రు.భాస్కర్ రెడ్డి.గడ్డం నర్సింహ, వల్లూరి మల్లేష్.తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోశనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గా పి గిరిజ, డిఇఓ గా బి సాయికృష్ణ, ఎడి గా యశ్వంత్, ప్రిన్సిపల్ గా గ్యారా జగదీష్, ఎంఇఓ గా సంజయ్ కుమార్, పిఇటి జివి ఆంజనేయులు ఒక్కరోజు బాధ్యతలు నిర్వహించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇతర విద్యార్థులు అన్ని సబ్జెక్టులు బోధించారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ వి వెంకటేశం, ఉపాధ్యాయులు బహుమతులు బహూకరించి ప్రశంసించారు.



## అడవి బిడ్డల ఆరాధ్యదైవం బిర్సాముండా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అడవి బిడ్డల ఆరాధ్య దైవం బిర్సాముండా అని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరినగర్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో నిర్వహించిన గిరిజన పోరాట యోధుడు బిర్సాముండా జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన జన జాతీయ గౌరవ వర్ష పక్వాడ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏఓ మంగ్త్యా, టిఎన్‌జిఓ నాయకులు దున్న శ్యాం, హాస్టల్ వార్డెన్ కవిత, పద్మ, మౌనిక, ఝాన్సీ, కోదాటి లింగయ్య, శివకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.






## జూబ్లీహిల్స్ గెలుపు బిసిల గెలుపు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** హైద్రాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిసి అభ్యర్థి వల్లాల నవీన్ గెలుపు యావత్ బిసిల గెలుపని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్ళె అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం, మహిళా ఐక్యపోరు ఆధ్వర్యంలో నవీన్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలంతా ఏకమై గెలిపించుకున్నారని అన్నారు. బిసిలు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఇది స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమమంలో కంచుకొమ్ముల వెంకట్, బయ్య మల్లికార్జున్, కొమ్ము వెంకన్న, శ్రీకాంత్ యాదవ్, ముజఫరుద్దీన్, మహేష్, కౌసల్య పాల్గొన్నారు.

## చెరువులలో వదిలిన ఉచిత చేప పిల్లలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండల పరిధిలోని చిల్కాపురం,అల్వాల, రాజవరం, చింతలపాలెం,సపావత్ తండా గ్రామాలలోని పెద్ద,చిన్న చెరువులలో తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను శనివారం నల్లగొండ తుమ్మడం మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఈసం మారయ్య పంపిణీ చేశారు.ఈ మేరకు ఆయా చెరువుల మత్స్య సహకార సంఘం చైర్మన్ ల ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను చెరువులలో వదిలారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హర్షిత,గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్,తిరుమలగిరి పెద్ద చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ,కటికర్ల మల్లయ్య,చిల్కాపురం చైర్మన్ చింతకాయల శ్రీను,రాజవరం చైర్మన్ చెన్నబోయిన నాగేష్,అల్వాలా చైర్మన్ లింగంపల్లి మారయ్య, పిడిగం యల్లోజీ,నీరుటి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలుగు సాహిత్య కళా పీఠం హైదరాబాద్ వారి 15వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుర్కపల్లి మండలం దత్తాయపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 9వ తరగతి చదువుతున్న ఎర్కల అజయ్ కుమార్, మధుమిత, కృపాసన్, శ్రీవల్లి, రిషిత, 8వ తరగతి చదువుతున్న భరత్, మణిచరణ్, రాజేష్ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ అలరించడమే కాకుండా, బాలకవులుగా పండితులు, మేధావులతో వేదికపై కూర్చుని కవిత గానం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి, అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్.వెంకట్ నారాయణ, తెలుగు సాహిత్య కళా పీఠం అధ్యక్ష, కార్యదర్శులు ఈటల సమ్మన్న, పట్టాల అశోక్, విద్యార్థులను అభినందించి శాలువా మెమెంటోతో సత్కరించారు. ప్రముఖ బిల్డర్ కూరుమిళ్ళ నరసింహ గౌడ్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ స్వరూప రాణి ఏఏపీసీ చైర్మన్ సంధ్య గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.



# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా
- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చి దిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం జరిగే మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆడ్‌పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే పలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిష్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్‌ఓ 2 జిఎం కోటి రెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో మేధోశక్తి పెంపు

- కార్యదర్శి కరుణ కుమారి
- పుస్తక ప్రదర్శన, ర్యాలీ



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పుస్తక పఠనం మేధోశక్తిని ఎంతగానో పెంచుతుందని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ ఓ మంచి పుస్తకాన్ని కొనుక్కోని చదువుకు అని పెద్దలు అన్నారని జిల్లా గ్రంధాలయం సంస్థ కార్యదర్శి కె.కరుణకుమారి అన్నారు. జాతీయ 58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని వివిధ పుస్తకాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరుణ కుమారి మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉందని, ప్రతీ ఒక్కరూ గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని ఇక్కడ అందుబాటులో ఉన్న పలు రకాల పుస్తకాలను చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పుస్తకాల విలువను చాటి చెప్పేందుకు పోస్టాఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలని, ఇవి దేవాలయాలతో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల అధ్యాపకురాలు పద్మ, గ్రంధపాలకురాలు మణి మృధుల, మధుబాబు, రుక్మిణి, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు మంచి మార్కులతో పాసవ్వాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** చిరాకు ఫౌండేషన్ ఎన్నారై సంస్థ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను 42 మంది విద్యార్థినీ విద్యార్థులకు వితరణ చేశారు. పదవ తరగతి లో మంచి మార్కులతో పాస్ అవ్వటానికి చక్కటి స్టడీ మెటీరియల్‌ను ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు 42 మంది విద్యార్థులకు సుమారుగా 12 వేల రూపాయల విలువ కలిగిన స్టడీ మెటీరియల్‌ను చిరాగ్ ఇంటర్నేషనల్ ఎన్నారై సంస్థ వారు కొత్తగూడెంలో ఆ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతమ్మ, సంధ్యారాణి వారి యొక్క ప్రోత్సాహంతో మా పాఠశాల సురపనేని శాంత కుమారి సహకారంతో ఈ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి సులభతరమ్మగా పాస్ అవుటకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు మీరు కూడా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి మీరు చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునేలా భవిష్యత్తులో ఎదగాలని నలుగురికి సహాయపడాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని మీ గ్రామానికి చక్కటి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీరు ఎదిగి నలుగురికి సహాయపడేలా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి .లక్ష్మీ నరసయ్య, సీనియర్ సహో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా, సూరపనేని శాంత కుమారి, నంద్రు గురుమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర్లు, ఉమా మహేశ్వరి, లలితా, అరుణకుమారి, బోడా కృష్ణ , ప్రతాప రెడ్డి, ఉదయ సేత్, ఉపేంద్రమ్మ పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టు ప్రాంత ఆదివాసీ ప్రజల సంక్షేమమే పోలీసుల ధ్యేయం

- 250 కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ



**ప్రజాపక్షం/చర్ల :** మావోయిస్టు ప్రభావిత ప్రాంత ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి జిల్లా పోలీసులు ప్రధాన లక్ష్యమని అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్ నరేందర్ అన్నారు. చర్ల మండల పరిధిలోని చత్తీస్‌గడ్ సరిహద్దు గిరిజన గ్రామాలైన బక్కచింతల పాడు, కిష్టాపురం, వీరాపురం, రాళ్లపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరి గూడెంలో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెస్టేలే కంపెనీవారి సౌజన్యంతో సుమారు 250 కుటుంబాల వారికి నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రజలకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం ఏఎస్‌పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివశించే ఆదివాసీలు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి విషపూరిత జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించరాదని కోరారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరైనా పోలీసులకు సహకరిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారుమూల ఏజెన్సీ ప్రజలలకు నిత్యవసరాలు వస్తువులు అందించేందుకు ముందుకొచ్చిన నెస్టేలీ కంపెనీ వారిని ఈ సందర్భంగా అభినందించారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాగే ఎన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తుమ్మల నాగేశ్వరరావు ముందుంటారన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తారని కొనియాడారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, నాయకులు కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, ఉప్పతల ఏడుకొండలు, సారేపల్లి శేఖర్, బుంగ శ్రీను, అన్వర్, కృష్ణవేణి, ఇస్లావత్ రుక్మిణి పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో మరమ్మతులు చేపట్టండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక మార్కెట్ యార్డ్‌లో మరమ్మతులు చేపట్టాలని మండల అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు, మండల టిడిపి అధ్యక్షులు అయినవారాధి సత్యనారాయణ అన్నారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ఆవరణలో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుందని, అదే విధంగా సిసి రోడ్డు గుంటల మయమైందని, వే బ్రిడబ్జి గోదాంపై కప్పు నిర్మాణం శిథిలావస్థకు చేరిందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలన్నారు. రైతులకు కావలసిన పట్టాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చేపలమడుగు వెంకటేశ్వర్లు, కిలారి ప్రసాద్, బోడెం గోపాలకృష్ణ, కోడుమూరు సత్యనారాయణ, మల్లేష్, ఇప్పర్ల వెంకటేశ్వర్లు, వేణు, కిరణ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మం నగరంలోని పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సెంటర్ వరకు ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఖమ్మం జిల్లా 23వ మహాసభ ఖమ్మంలో జెడ్‌పి హాల్‌లో నిర్వహించబోతున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సందర్భంగా ఖమ్మం నగరంలోని పిడిఎస్‌యూ 23 మహాసభలకు సభాధ్యక్షులుగా గోకనపల్లి మస్తార్, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ప్రారంభో ఉపన్యాసం, ఐవి రమణ, మాజీ పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు ముఖ్య వక్తలు రవి, మారుతి, స్పర్శ అధ్యయన వేదిక కాకి భాస్కర్, ఎం తిరుమల, పి మహేష్, పిడిఎస్‌యు రాష్ట్ర జాతీయ నాయకులు కోల లక్ష్మీ నారాయణ, ఎస్‌వి శ్రీకాంత్, పి నాగరాజ్, చిర్ర రవి, గొర్రెపాటి రమేష్, పరకాల లక్ష్మీ , దేవిశెట్టి విజయ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు భాను, అజయ్, సంజయ్, లోకేష్, అఖిల్, రాజు, జీవన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నామా నరేష్‌ను కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** జరపల సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నామా నరేష్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి డిమాండ్ చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ గేట్‌రేలకాయలపల్లికి చెందిన 20 సంవత్సరాల ఎస్టి జరపల సందీప్తి అనే అమ్మాయిని ఆ ప్రాంతంలో ఆర్‌ఎంపిగా పని చేస్తున్న నామా నరేష్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వంచించి అమ్మాయిని మోసం చేసి చనువుగా ఉండి ఇద్దరు కలిసి దిగిన ఫోటోలతో అమ్మాయిని బ్లాక్ మెయిల్ చేస్తూ మానసిక వేధింపులకు బెదిరింపులకు గురి చేస్తూ అమ్మాయి జీవితంతో చెలగాటం ఆడుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తన వద్ద ఉన్న ఫోటోలను తన ఫ్రెండ్స్‌కు సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టడం మూలంగా పరువుతో తీవ్ర ఆవేదనకు గురి అయ్యి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని, గతంలో ఈ విషయంలో అతనిపై కేసు నమోదైన తన ప్రవర్తనలో మార్పు రాక పోగా అమ్మాయిని నానా వేధింపులకు గురి చేశాడని ఆరోపించారు. సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నామా నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి ఎస్టి, ఎస్టీ అట్రాస్టిక్ కేసు అతనిపై నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సందీప్తి కుటుంబానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం ద్వారా తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇసుక టిప్పర్ల పట్టివేత



**ప్రజాపక్షం/పాల్వంచ :** అక్రమంగా, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్‌ను రెవిన్యూ అధికారులు శనివారం పట్టుకొన్నారు. పక్కా సమాచారం మేరకు పట్టణ, మండల ఆర్‌ఐలు రవి కుమార్, నళీన్‌కుమార్‌లు భద్రాచలం రహదారి నుండి కొత్తగూడెం వైపునకు వెళుతున్న టిజి 28 టి 2604, టిజి 28 టి 1818 అను నెంబర్‌లు గల రెండు అక్రమ ఇసుక టిప్పర్లను ఇందిరానగర్ పెట్రోల్ బంక్ సమీపంలో, రటాక్టర్‌ను శ్రీనివాసకాలనీ సమీపంలో పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

